క్లుప్తంగా

హనిమిరెడ్డిని కలిసిన ట్యాక్స్ అధికారి



అద్దంకి రూరల్: కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ రావూరి సదానందరావు గురువారం అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డిని పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి, దుశ్శాలువాతో సత్కరించారు. ఆయనతోపాటు రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి రావూరి సుందర్‌బాబు, రావూరి డేవిడ్సన్, ప్రసన్నకుమార్ ఉన్నారు.

సామాజిక పెట్టుబడి నిధి రికవరీలు చేయాలి

చీరాల టౌన్: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అందిస్తున్న వైఎస్సార్ కాంతి పథం ద్వారా ఇస్తున్న రుణాలను పొదుపు మహిళలు సక్రమంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ కాంతిపథం ఏపీఎం బీ సుబ్బారావు సూచించారు. బుర్ల వారిపాలెంలోని స్త్రీశక్తి భవనంలో గురువారం వీవోఏలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలను రూపొందించిందన్నారు. మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో వైఎస్సార్ ఆసరా పథకానికి నాలుగు విడతలుగా పొదుపు మహిళలకు ప్రభుత్వం రూ.54.3 కోట్లు కేటాయించారన్నారు. పొదుపు మహిళలు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని, వివిధ వ్యాపారాలు, సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న సభ్యుల జీవనోపాధిని పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. సామాజిక పెట్టుబడి నిధి రికవరీలు రూ.45లక్షలు ఉండగా రూ.37 లక్షలు వసూళ్లు చేశారని, మిగిలిన రికవరీలు త్వరగా చేయాలన్నారు. సమావేశంలో సీసీ, సీవీలు, పొదుపు సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

ఇమ్యూనైజేషన్‌ను సక్రమంగా చేయాలి

చీరాల టౌన్: గ్రామ పంచాయతీల్లోని ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో వ్యాధి నిరోధక టీకాలు అదించే ప్రక్రియను సక్రమంగా చేయాలని పీహెచ్‌సీ సీహెచ్‌వో మోక్షవాణి సూచించారు. గురువారం ఈపూరుపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని గ్రామ పంచాయతీల్లోని ఆరోగ్య ఉపకేంద్రాల్లో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలుతో ఇమ్యూనైజేషన్‌పై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆరోగ్య విస్తరణాధికారి మాట్లాడుతూ పంచాయతీల్లోని ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలోని 5 ఏళ్లలోపు చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు అందించాలన్నారు.

వలంటీర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

బల్లికురవ: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఆరు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న 6 వలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో హనుమారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తూరులో సీ క్లస్టర్, గుంటుపల్లి సీ–7, కొప్పరపాడు సీ–5, కూకట్లపల్లి సీ–6, పెదఅంబడిపూడి సీ–13, ఉప్పు మాగులూరు సచివాలయంలో సీ–7 పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఈనెల 19 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే పరిశీలన తదుపరి 23న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో వివరించారు.

పురస్కారాలకు 249 మంది ఎంపిక

బల్లికురవ: పేదల పక్షాన నిలబడి సేవలు అందిస్తున్న వలంటీర్లను సేవావజ్ర, సేవారత్న, సేవామిత్రలకు 249 మందిని ప్రభుత్వం ఎంపిక చేసిందని ఎంపీడీవో హనుమారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎల్ గుడిపాడుకు చెందిన కందుకూరి ప్రభావతి సేవావజ్రకు ఎంపిక కాగా రూ. 45 వేలు, ఉప్పు మాగులూరు–1 నుంచి టీ జితేంద్ర రెడ్డి, ఎస్ఎల్ గుడిపాటు నుంచి ఆర్ రవీంద్రబాబు కొత్తూరు నుంచి పీ సరోజిని, మల్లాయపాలెం నుంచి కె.కావ్య. కొమ్మినేనివారిపాలెం నుంచి షేక్ ప్రవీన సేవారత్నలకు ఎంపిక కాగా రూ. 30 వేల చొప్పున పారితోషికం అందిస్తారని చెప్పారు. 243 మంది సేవా మిత్రలకు ఎంపిక చేశారని వీరందరికి రూ.15 వేల చొప్పున నగదు, ప్రశంస పత్రాలు, సత్కారాలు అందుకుంటారని తెలిపారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

అద్దంకి రూరల్: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని ఈఆర్‌వో అనీల్‌కుమార్ అన్నారు. గురువారం కళాశాలలో ప్రిన్సిపాల్ వీ మోహనరావు అధ్యక్షతన విద్యార్థులకు ఓటుపై అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈఆర్‌వో హాజరయ్యారు. ప్రజాస్వామ్యంలో ఓటరే తమను పాలించే నాయకుడిని ఎన్నుకుంటారన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోవాలని చెప్పారు. ఓటుతో దేశ, రాష్ట్ర ప్రభుత్వాలను మార్చుకునే సత్తా ఉందన్నారు. ఓటును నోటుకు అమ్ముకోకుండా సరైన నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దొంగలంతా ఏకమవుతున్నారు..



మాట్లాడుతున్న నియోజకవర్గ సమన్వయకర్త హనిమిరెడ్డి



తిమ్మాయపాలెంలో హాజరైన గ్రామస్తులు

- ప్రజలే వైఎస్సార్ సీపీకి అండదండ
- నియోజకవర్గ సమన్వయకర్త చిన హనిమిరెడ్డి

అద్దంకి రూరల్: దొంగలంతా ఏకమయ్యారు.. ప్రజల్లారా జాగ్రత్త. ఎన్ని పార్టీలు కలసి వచ్చినా ఎన్ని కుట్రలు చేసినా గెలుపు వైఎస్సార్ సీపీదేనని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. గురువారం రాత్రి మండలంలోని రామాయపాలెం సచివాలయ పరిధిలోని రామాయపాలెం, తిమ్మాయపాలెం గ్రామాల్లో 'పల్లెపల్లెకు హనిమిరెడ్డి అన్న' కార్యక్రమం నిర్వహించారు. హనిమిరెడ్డికి హారతులిచ్చి, డప్పు వాయిద్యాలతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. మీ కుటుంబంలో మేలు జరిగితేనే ఓటు వేయమని అడిగే దమ్మున్న ముఖ్యమంత్రి ఒక్క జగనన్నే అన్నారు. పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. టీడీపీ పాలనలో పెన్షన్ల కోసం అవ్వాతాతలు రోజుల తరబడి పడిగాపులు కాచేవారన్న ఘటనలు ఎవరూ మర్చిపోలేదన్నారు. టీడీపీ, జనసేన, ఇంకా ఇతర పార్టీలు కలిసి వచ్చినా, నియోజకవర్గంలో ఎంతమంది దొంగలు కూడి పోటీ చేసినా నా గెలుపును ఆప తరం ఎవరి వల్ల కాదన్నారు.

మాకు ప్రజలు, కార్యకర్తలే ప్రచారకులు..

ఇప్పుడు ఒకటో తేది ఉదయాన్నే ఇంటికి వలంటీర్లు వచ్చి అవ్వాతాతలకు పింఛన్ సొమ్మును అందజేస్తున్నారన్నారు. జగనన్న పాలనలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారన్నారు. అనంతరం తిమ్మాయపాలెంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. గ్రామంలోని ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలందరూ తనను సొంత మనిషిలా ఆదరిస్తున్నారన్నారు. ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఏ టైంలోనైనా తనకు ఫోన్‌ద్వారా అయిన సమస్య చెప్పుకోవచ్చన్నారు. రాబోయో ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగనన్నను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, మండల పార్టీ కన్వీనర్ గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బీవీ కృష్ణారెడ్డి, పానెం శ్రీనివాస రెడ్డి, రామాయపాలెం మాజీ సర్పంచ్ ఉప్పుటూరి సాంబిరెడ్డి, జీ. సుబ్బారావు, జీ. చినంజీవి, ఎం. శ్రీనివాసరావు, తిమ్మాయపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, జ్యోతి హరికృష్ణ, అంగలకుర్తి శ్రీనివాసరావు, అడుసుమల్లి రామాంజనేయులు, కురుగంట రామాంజనేయులు, అడుసుమల్లి బాలమురళీకృష్ణ, రామాయపాలెం సర్పంచ్ రామాంజనేయరెడ్డి, బాటసారి రామాయపాలెం, తిమ్మాయపాలెం ఎస్సీ కాలనీ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత



సిమెంట్ రోడ్డు శంకుస్థాపన అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతున్న వెంకటేష్

- నియోజకవర్గ సమన్వయకర్త వెంకటేష్

చీరాల టౌన్: నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీలో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధిక ప్రాధాన్యాత ఇస్తున్నామని చీరాల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కరణం వెంకటేష్ తెలిపారు. గురువారం మండలంలోని దేవాంగపురి గ్రామ పంచాయతీలోని అయోధ్య నగర్‌లో రూ.7 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు ఇన్‌చార్జి వెంకటేష్ హాజరై శంస్థాపన చేశారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీలోని శివారు కాలనీల్లో సైతం సిమెంట్ రోడ్లు ఉండటంతో పాటుగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు అత్యంత ప్రాధాన్యనిత ఇస్తున్నామన్నారు. గ్రామాల అభివద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేయడంతో పాటు ప్రతీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామన్నారు. సిమెంట్ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆయన ఆదేశించారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం జగన్ సహకారంతో ప్రత్యేకంగా కృషి చేస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు అందరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అంకాళరెడ్డి, నాయకులు ధనుంజయ్, హనమంతరావు, భోగేశ్వరరావు, రబ్బాని, బాల సుబ్రమణ్యం తదితరులు ఉన్నారు.

వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



పీహెచ్‌సీలో వైద్యసేవలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం

- ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

వేటపాలెం: ప్రభుత్వ వైద్యశాల్లో వైద్యులు, సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. వేటపాలెం, పందిళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎమ్మెల్యే గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ఓపీ రిజిస్టర్లను పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో మందుల నిల్వలను పరిశీలించారు. వైద్యశాల్లో చికిత్స పొందుతున్న రోగులను వారికి వైద్యులు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటున్నారా లేదా ఆరా తీశారు. వైద్యశాల్లో ప్రస్తుతం ఉన్న వసతులు, సౌకర్యాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యా, వైద్యానికి పెద్దపీట వెస్తుందని గుర్తుచేశారు. ప్రతి పేదవాడికి ఉచిత విద్యతోపాటు ఉచిత వైద్యం ఎల్లపుడూ అందుబాటులో ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. వీరి వెంట ఎంపీడీవో రూతమ్మ, డాక్టర్ బాలరాజు, ఉన్నారు.

కబడ్డీ విజేతలకు ఆమంచి సన్మానం



విజేతలను సన్మానిస్తున్న సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్

చినగంజాం: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో మొదటి స్థానం సాధించి సీఎం వైఎస్ జగన్ మోహన రెడ్డి చేతుల మీదుగా కప్ అందుకున్న కొత్తపాలెం సచివాలయం కబడ్డీ జట్టును మాజీ ఎమ్మెల్యే, పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ ఘనంగా సన్మానించారు. బుధవారం రాత్రి కొత్తపాలెం సచివాలయ పరిధిలోని రామాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులను ఒక్కొక్కరికి శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. కబడ్డీ జట్టుకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, క్రీడాకారులకు పూర్తి అండదండలు తనవైపు నుంచి ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఆపార్ట మండల కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి, ఎంపీటీసీలు ఆమంచి వెంకట సుబ్బారావు, కొండూరు గోవింద్, జాతీయ కబడ్డీ ఆటగాడు ఎం గిరిబాబు, రామ్ లక్ష్మణ్ సోదరులు, ఎస్సీసెల్ మండల కన్వీనర్ పాదర్తి ప్రకాష్, బీసీ సెల్ కన్వీనర్ వీవీఆర్ ప్రసాద్, బక్కారంగారెడ్డి, కాపులు రమణారెడ్డి, బొడ్డుకృష్ణారెడ్డి, మున్నం కోటిరెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, ఆట్ల వెంకటేశ్వర్లు రెడ్డి, పోలిరెడ్డి, హరిబాబు, కేవీ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కోట సాంబయ్య, ఆసోది సూరి, రామకృష్ణ, ఎస్ రామకృష్ణ, కుక్కల కోటిరెడ్డి, ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత



గ్రంథాలయానికి పుస్తకాలు అందజేస్తున్న సందిరెడ్డి కొండలు

అద్దంకి రూరల్: మండలంలోని బొమ్మనంపాడు జిల్లా ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి జర్నలిస్ట్ సందిరెడ్డి కొండలు, పద్మశ్రీ ఐవీ సుబ్బారావు స్మారక కమిటీ ప్రచురణ పుస్తకాలను గురువారం హెచ్‌ఎం కొవి శ్రీనివాసరావుకు అందజేశారు. పాఠశాలకు అందించిన వెలుగు పూలు, వెలుతురు తోవలు, వెలుగు దివ్వెలు, ఒక నేల అనేక ఆకాశాలు, గుండ్లకమ్మ ద్విశతాబ్ది వేడుకలు పుస్తకాల ద్వారా సమాజానికి సేవలందించిన ఎందరో ప్రముఖుల జీవిత విశేషాలను తెలుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామా నాగేశ్వరరావు, పోతినేని శంకర్రావు, మేదరమెట్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నవగ్రహ మండపానికి శంకుస్థాపన

చినగంజాం: స్థానిక గంగా పార్వతి సమేత చిదంబరేశ్వరాలయంలో (శివాలయం)లో గురువారం నవగ్రహ మండప నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాల ద్వారా నిర్వహించారు. వలివేటి లక్ష్మీకుమార్ దంపతులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

పర్చూరు (చినగంజాం): స్థానిక పోలీసులు గురువారం పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. బోడవాడ నుంచి దేవరపల్లి వెళ్లే డొంక రోడ్డులో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోనికి తీసుకున్నారు. వారివద్ద నుంచి రూ.10,100లు స్వాధీనం చేసుకున్నట్లు పర్చూరు ఎస్ఐ రమేష్ తెలిపారు.

18న ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం

అద్దంకి రూరల్: ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం స్థానిక వాసవీ అమ్మవారి దేవస్థాన కళ్యాణ మండపంలో ఈనెల 18న సాయంత్రం 7 గంటలకు నిర్వహిచనున్నట్లు అద్దంకి పట్టణ ఆర్యవైశ్య వైఎస్సార్ సీపీ కమిటీ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, మాజీ మంత్రి శిద్దారాఘవరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ వైవీ భద్రారెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు మారం వెంకారెడ్డి తదితర నాయకులు పాల్గొంటారని తెలిపారు.

వైఎస్సార్ సీపీ నాయకుడికి నివాళి



బుడే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మార్టూరు: మార్టూరు కూరగాయల మార్కెట్ మాజీ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బుడేకు గురువారం స్థానిక నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఎస్ఎంబీ బుడే ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన సంగతి తెలిసిందే. స్థానిక కూరగాయల మార్కెట్ ఆవరణలో గురువారం నిర్వహించిన సంతాప సభలో బుడే చిత్రపటానికి స్థానిక నాయకులు పూలమాలలతో నివాళులర్పించారు. ప్రకాశం జిల్లా మాజీ కో–ఆప్షన్ సభ్యుడిగా, మార్టూరు వ్యవసాయ మర్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడుగా కూరగాయల మార్కెట్ అధ్యక్షునిగా, వైఎస్సార్‌సీపీ నాయకుడిగా స్థానిక దుర్గా మల్లేశ్వరి దేవస్థానంలో గత 12 ఏళ్లుగా అఖండ కర్పూర జ్యోతి నిర్వాహకుడిగా ఆయన ప్రజలకు అందించిన సేవలను నాయకులు కొనియాడారు. ఈసందర్భంగా ఎస్ఎండీ బుడే కుమారుడు షేక్ రషీద్ కూరగాయల మార్కెట్‌లోని కూలీలకు బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూరగాయల వర్తక సంఘం సభ్యులు, హమాలీలు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో పారిశుద్ధ్యం తప్పనిసరి

చినగంజాం: గ్రామాలలో వ్యర్థాల నిర్వాహణ సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీఓ వరప్రసాద్ సూచించారు. గురువారం ఐటీసీ బంగారు భవిష్యత్, సెర్ప్ సంస్థ ఆధ్వర్యంలో చినగంజాం మండల కార్యాలయంలో పారిశుద్ధ్య నిర్వాహణపై పంచాయతీలకు మండల స్థాయిలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సెర్ప్ సంస్థ ఏపీసీ నారాయణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలకు తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలపై అవగాహన కలిగి ఉండాలని, చెత్త సంపద కేంద్రాల నిర్వాహణ, వ్యర్థాల సేకరణ, క్లాప్ మిత్రలు, జీతాలు, వినియోగం, రుసుము మొదలగు విషయాల్లో గ్రామ పారిశుద్ధ్య సంఘంపై, సర్పంచ్‌లకు పూర్తి అవగాహన కల్పించారు. వ్యర్థాలు గ్రామాలలో సేకరించక పోవడం వలన డెంగీ, టైఫాయిడ్ మొదలగు వ్యాధులు, వ్యర్థాలను తగులబెట్టడం వలన కాలుష్యం పెరిగి మానవులకు ప్రమాదంగా మారతాయని, ప్రతి చెత్త సేకరణ కేంద్రాల్లో తడి వ్యర్థాలను ఎరువుగా, పొడి వ్యర్థాలను రీ సైక్లింగ్,రీయూజ్ చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఎన్ వేణుగోపాలకృష్ణమూర్తి, సీఓ సతీష్, మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, వలంటీర్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, వీఓఏ లు హాజరయ్యారు.

వ్యర్థాల నిర్వాహణ సక్రమంగా నిర్వహించాలి

పంచాయతీలలో ప్రధానంగా శానిటేషన్ నిర్వాహణపై కార్యదర్శులు శ్రద్ధ తీసుకొని పనిచేయాలని చీరాల డివిజన్ డీఎల్‌పీఓ దారా హనుమంతరావు సూచించారు. గురువారం ఆయన మండలంలోని కడవకుదురు పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. తనిఖీలో భాగంగా ఆయన గ్రామ పంచాయతీకి సంబంధించిన జమఖర్చులు, రికార్డుల నిర్వాహణ, క్యాష్ బుక్ నిర్వాహణ, శానిటేషన్ నిర్వాహణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పంచాయతీల్లో శానిటేషన్ పట్ల శ్రద్ధ తీసుకోవాలని, వీధులను, డ్రైనేజీలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత సీజన్‌లో వ్యాధులు తీవ్రంగా ప్రబలుతున్న నేపథ్యంలో గ్రామకార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిశుభ్రతో గ్రామ ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎం సూర్యనారాయణ, జీవీ రామ కృష్ణారెడ్డి, పంచాయతీ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదిశంకరాచార్య విగ్రహ ప్రతిష్ట



నూతనంగా ప్రతిష్టించిన ఆదిశంకరాచార్యుల విగ్రహం

వేటపాలెం: నాయినపల్లిలో వేంచేసియున్న గంగా పార్వతీ సమేత భోగలింగేశ్వరస్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో జగద్గురువు ఆదిశంకరాచార్య విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా గురువారం నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిథిగా అన్నదానం చిదంబర శాస్త్రి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్నారు. అనంతరం ఆదిశంకరాచార్యుల దివ్య చరిత్ర వివరించారు. కార్య క్రమంలో మొదటి గోపాల కృష్ణయ్య, పురోహితులు కారంచేటి చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు భారీగా తరలిన వలంటీర్లు



సీఎం సభకు తరలి వెళుతున్న వలంటీర్‌లు

యద్దనపూడి: సంక్షేమ పథకాలు ఇతర అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి పక్షపాతం, అవినీతికి తావు లేకుండా క్షేత్రస్థాయిలో విశేష సేవలు అందిస్తున్న వలంటీర్‌లను రాష్ట్ర ప్రభుత్వం విశిష్ట సేవా పురస్కారం అందిస్తుందని ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం యద్దనపూడి మండలం నుంచి ఫిరంగిపురంలో జరుగుతున్న సీఎం సభకు మండలంలోని వలంటీర్‌లు బస్సులలో తరలి వెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారుల ఇంటిముంగిటకు చేర్చడంలో వలంటీర్లది ప్రధాన పాత్ర ఉందన్నారు. మండలంలోని 9 సచివాలయాల పరిధిలోని 159 మంది వలంటీర్‌లు మూడు బస్సులలో సీఎం సభకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల వద్ద వలంటీర్‌లు వెళ్తున్న బస్సులకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు జెండా ఊపి సాగనంపారు.

18న బోడవాడలో థాంక్స్ టు సీఎం జగన్



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న అంబేద్కర్ విగ్రహం

పర్చూరు (చినగంజాం): మండలంలోని బోడవాడ గ్రామంలో ఈ నెల 18న నిర్వహించే థాంక్స్ టు సీఎం జగన్ కార్యక్రమానికి భారీగా తరలి రావాలని దళిత మహాసభ జిల్లా కార్యదర్శి కూరాకుల ఇస్సాకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీ పోతుల సునీత, పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్, రాష్ట్ర సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకరరావు తదితరులు పాల్గొనున్నట్లు వారు తెలిపారు. విజయవాడ నడిబొడ్డున 206 అడుగులు ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి అంబేద్కర్ పేరు ప్రఖ్యాతులను ప్రపంచ నలుమూలలు చాటి చెప్పిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందరూ కలిసి ముక్తకంఠంతో ఒకేసారి కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రికి క్రైస్తవులు ఎంతో రుణపడి ఉన్నారని తెలిపారు. ఈ నెల18 ఆదివారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించే భారీ సభకు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఇందులో భాగంగా బోడవాడలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారీ బహిరంగ సభకు దళిత సోదరులు, అంబేద్కర్ అభిమానులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని పర్చూరు మండల వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కట్టా రత్నరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి మాచవరపు రవికుమార్, పోతుకట్ల గ్రామ సర్పంచ్ దాసి ఆనందరావు, బండి రాంబాబు తదితరులు కోరారు.

ఇన్‌స్పైర్ అవార్డుకు విద్యార్థిని ఎంపిక



విద్యార్థినిని అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

చీరాల అర్బన్: ఇన్‌స్పైర్ అవార్డుకు చీరాలలోని పేరాలలో గల ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని శవనం మోహన సూర్య అంజని ఎంపికైంది. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్‌రాజు అభినందించారు. 2023–24 సంవత్సరానికి గాను ఇన్‌స్పైర్ మానక్ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా అంజని ప్రదర్శించిన 'ఏటీఎం తెఫ్ట్ అలారం' అనే ప్రాజెక్టుకు రూ.10 వేలు నగదు పారితోషకం ప్రకటించారన్నారు. ఈ సందర్భంగా గైడ్ ఉపాధ్యాయులు యన్నం యల్లమందేశ్వరరావు, పవని భానుచంద్రమూర్తిలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.రాజేంద్రప్రసాద్, వై.గాంధీ, జి.బాలశంకరరావు తదితరులు పాల్గొన్నారు.